ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సమాజంలో మార్పు

ఇస్కాన్ టెంపుల్ జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన సీఎం

2లో..

సంపుటి: 2 | సంచిక: 88 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 8 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## రంగంలోకి దిగిన కేటిఆర్

### జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం అడుగులు

### స్వయంగా నాయకులకు ఫోన్ చేస్తున్న కేటిఆర్

గద్వాల జిల్లా ప్రతినిది, జులై 7(ప్రభాత ఉదయం) రాష్ట్రం లో బీ ఆర్ ఎస్ పార్టీ ని ఎమ్మెల్యే లు ,ఎమ్మెల్సీలు లు పార్టీ వదిలి కాంగ్రెస్ పార్టీ లోకి మారుతుండడం తో బీ ఆర్ ఎస్ పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. జోగులంబ గద్వాల జిల్లా లో ఇద్దరు ఎమ్మెల్యే లు కృష్ణ మోహన్ రెడ్డి ,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి పార్టీ వదిలి కాంగ్రెస్ పార్టీ లోకి మారుతుండడం తో పార్టీ కాళీ కాకుండా స్వయంగా కేటిఆర్ ఫోన్ చేసి ప్రముఖ నాయకులకు భరోసా ఇస్తున్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ లో నే కొనసాగాలని సముచిత గౌరవం ఉంటుందని, భవిష్యత్తు లో పార్టీ అన్ని రకాలుగా అండ ఉంటుందని నాయకులు తెలిపినట్టు సమాచారం. నాయకులు పార్టీ మారినంత మాత్రాన పార్టీ పునాది గట్టిగా ఉందని తొందరలోనే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వుండదని భవిషత్తు లో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుందని నాయకులతో కేటిఆర్ మాట్లాడారని సమాచారం. గద్వాల పట్టణం లోని ప్రముఖ బిసి ..మిగతా 2లో

## ఘనంగా ప్రారంభమైన

# గోల్కొండ బోనాలు

### పోటెత్తిన భక్తులు.. జగదాంబికకు తొలిబోనం



హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లో బోనాల సందడి మొదలైంది. ప్రభుత్వం తరపున మంత్రులు పట్టువస్త్రాలు సమర్పణ అనంతరం గోల్గొండలో కొలువైన జగదాంబికకు తొలిబోనం సమర్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల జాతర ప్రారంభమైంది. శ్రీ శ్రీ జగదాంబిక మహంకాళీ గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్పీకర్ గడ్డం ప్రసాద్ , మంత్రులు కొండ సురేఖ , పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ , కలెక్టర్ అనుదీప్ బోనాలను అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించారు. లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి పట్టు వస్త్రాలు , తొట్టెలు ఊరేగింపు గోల్గొండ కోట వరకూ సాగింది. చారిత్రక గోల్కొండ కోటలో కొలువైన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించడంతో ఉత్సవాలు ..మిగతా 2లో

## 6 ప్రాజెక్టులపై

# ప్రత్యేక దృష్టి

### తక్కువ ఖర్చు.. రైతులకు మేలు



హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్ తో పాటు ఇటు కృష్ణా బేసిన్ లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ..మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత

బద్రీనాథ్, జులై 7 (ప్రభాత ఉదయం): భారీవర్షాల కారణంగా ఛార్‌థామ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఛార్‌థామ్ యాత్రను నిలిపివేస్తునట్టు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రకటించింది. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని డెహ్రాడూన్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బద్రీనాథ్ , కేదార్‌రాథ్ , యమునోత్రి మార్గాల్లో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని హెచ్చరికలు రావడంతో యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. ఛార్‌ధామ్ యాత్రికులు తమ ప్రయాణాలను మానుకోవాలని అధికారులు సూచించారు. ఇప్పటికే బద్రీనాథ్ హైవేను మూసేశారు. కొండచరియలు విరిగిపడడంతో మూసేశారు. చాలా చోట్ల రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయి. జోషిమఠ్ లోని విష్ణుప్రయాగ్ దగ్గర అలకానంద ఉగ్రరూపాన్ని దాల్చింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీవర్షాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఉత్తరాఖండ్ లోని తొమ్మిది జిల్లాలకు వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. గర్వాల్ ప్రాంతంలో రెండు రోజుల పాటు అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. రాంనగర్‌లో చాలా వంతెనలు ధ్వంసమయ్యాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి సూచించారు. వాతావరణం అనుకూలించిన తరువాతే ఛార్‌ధామ్ యాత్ర తిరిగి ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులు ఛార్‌ధామ్ యాత్రకు వస్తుంటారు. ఈసారి కూడా ఇప్పటికే చాలామంది దివ్యక్షేత్రాలను సందర్శించుకున్నారు.








## సాయి ధరమ్ తేజ్ ట్వీట్‌పై స్పందించిన

# తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం

హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం): సోషల్ మీడియాలో కొంతమంది తెలుగు యూట్యూబర్స్ చెల్డ్ అబ్యూజ్‌కు పాల్పడిన వీడియో వైరల్‌గా మారగా దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు కారణం వారు తండ్రీకూతుళ్ల బంధంపై అసభ్యకర రీతిలో నోటికొచ్చినట్టుగా మాట్లాడటమే.. అంతేకాకుండా డార్క్ కామెడీ పేరుతో చెప్పడానికి వీలులేని విధంగా వికృతంగా ప్రవర్తించారు. డబుల్ మీనింగ్ డైలాగ్స్‌తో అసభ్యకరమైన పదజాలం వాడటమే కాకుండా వెకిలి నవ్వు నవ్వుతూ దుర్మార్గంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు వారిపై తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ పరిణామంపై ప్రముఖ సినీ నటుడు సాయిధరమ్ తేజ్ కూడా స్పందించారు. ఈ సందర్భంగా పిల్లల ఫొటోలు సోషల్ మీడియాలో ..మిగతా 2లో



## మణికొండ కేవ్ పబ్‌లో డ్రగ్స్ కలకలం


### 24 మందికి పాజిటివ్

2

## బీజేపీలోకి రావాలంటే..

# రాజీనామా చేయాల్సిందే

### ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే ప్రసక్తే లేదు: బండి సంజయ్



హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం): బీజేపీలో చేరాలంటే పార్టీ నియమాలు పాటించాల్సిందేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తేల్చి చెప్పారు. ఇతర పార్టీల తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరాలన్నారు బండి సంజయ్. ఈడీ, సీబీఐ కేసులున్న నేతలను బీజేపీలోకి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ కింద అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే కరీంనగర్ %-% హసన్‌పర్తి మధ్య రైల్వే లేన్ సాధ్యాసాధ్యాలపై సర్వే పనులు పూర్తి అయ్యాయన్నారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో మీడియా ఇష్టాగోష్టిలో బండి సంజయ్ ముచ్చటించారు. గత కేసీఆర్ సర్కార్ విభజన చట్టంలోని పలు అంశాలను గాలికి వదిలేసిందన్నారు. పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నా రాజకీయ లబ్ది కోసం మరింత జఠిలం చేశారన్నారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో ఉన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే విభజన సమస్యలకు త్వరలోనే పరిష్కారం దొరికే అవకాశముంది. మరోవైపు ఈ భేటీని అడ్డం పెట్టుకుని మళ్లీ ప్రజలను ఎట్లా రెచ్చగొట్టాలా? అని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ అవకాశం ఇవ్వొద్దని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండి సంజయ్ సూచించారు. ఈడీ, సీబీఐ సంస్థల విచారణలతో బీజేపీకి ఎలాంటి ..మిగతా 2లో

## రంగనాయక స్వామి కోనేరును

# అనుమతులు లేకుండా ఎలా పూడ్చేస్తారు

### ఈ వ్యవహారంతో సంబంధమున్న ఎంతటి వారినైనా వదలోద్దు

### పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ ఫైర్



మహబూబ్‌నగర్, జూలై 7(ప్రభాత ఉదయం)జడ్చర్ల పెద్ద గుట్టపై ఉన్న రంగనాయక స్వామి దేవాలయం కోనేరు ను ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా పూడ్చి వేస్తారని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ ఫైర్ అయ్యారు.ఈ సంఘటనపై ఆదివారం ఆమె ఫోన్ లో మాట్లాడుతూ జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి కి ఫోన్ చేసి ఆరా తీశానని,నిబంధనలకు విరుద్ధంగా పూడ్చివేత పై సామాగ్ర విచారణ జరిపించి,ఈ వ్యవహారంతో సంబంధమున్న ఎంతటివారినైనా వదలోద్దని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను శిక్షించాలని,హిందువుల మనోభావాలను కించ పరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

## డికే అరుణను మర్యాదపూర్వకంగా కలిసిన కోలన్ శంకర్ రెడ్డి బృందం



పాలమూరు ఎంపీ డీకే అరుణను కలిసిన బిజెపి నాయకులు శంకర్ రెడ్డి

రంగారెడ్డి,జులై 7(ప్రభాత ఉదయం) బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డికే అరుణ నూతనంగా ఎన్నికైనా శుభ సందర్భంగా ఆదివారం ఆమె నివాసంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత,మాజీ సింగల్ విండో చైర్మెన్ కోలన్ శంకర్ రెడ్డి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డికే అరుణను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డాను డీకే అరుణ బద్దలు కొట్టారన్నారు.ప్రదాని మోదీ దేశ మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన గొప్ప యుగపురుషుడని తెలిపారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పూరి జగన్నాథ్ స్వామివారి చల్లని ఆశీస్సులు, దీవెనలతో ప్రజలందరు సంతోషాలతో ఉండాలి





## వైభవంగా జగన్నాథ రథయాత్ర

### కాటేదాన్‌లో ఘనంగా జగన్నాథ రథయాత్ర.. హాజరైన తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,జులై 07(ప్రభాత ఉదయం) పూరి జగన్నాథ్ స్వామిరథ పండుగ రథయాత్రను మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ లోని పూరీ జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా ఊరేగింపు కొనసాగింది.అనంతరం కాటేదాన్ హనుమాన్ టెంపుల్ నుంచి బృందావన్ కాలనీ పూరి జగన్నాథ స్వామి దేవాలయం వరకు కొనసాగిన రథయాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.కాటేదాన్ హనుమాన్ దేవాలయం ఆవరణలో నిర్వహించిన శోభయాత్రలో సీనియర్ బిజెపి నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పూరి జగన్నాథ్ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.రెండు రోజుల పాటు రథయాత్ర కొనసాగనుంది.ఆదివారం సూర్యాస్తమయం వరకు రథయాత్ర కొనసాగగా..సోమవారం గుండిచా ఆలయం వైపు తిరిగి రథయాత్ర ప్రారంభమవుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్ రెడ్డి భక్తులతో కలిసి జగన్నాథ రథాన్ని లాగారు.ఎంతో ప్రఖ్యాతి గాంచిన జగన్నాథుని రథయాత్ర సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రథంపై ఆసీనులైన భగవత్ స్వరూపాలను చూసేందుకు ప్రజలు తరలివచ్చారని తెలిపారు.మరోవైపు జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పూరి జగన్నాథ్ స్వామివారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పడి పంటలతో ప్రజలందరు ఆనందంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూరి జగన్నాథ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గాయదర్,సరోజ్,మున్న,సుదమ, అభిమన్యు,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# 6 ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్ లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీలం వాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగు తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.



# కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)కేంద్ర బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 10న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం గద్వాల్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు కార్మికుల వ్యతిరేకంగా చేసిన చట్టాలను వేగంగా అమలు పరచడానికి నిర్ణయాలు తీసుకుంటున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని గత కొన్ని దశాబ్దాలుగా కార్మిక సంఘాల పోరాటాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా పోరాడి సాధించుకున్న చట్టాలన్ని రద్దు చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల ఈపీఎఫ్ బకాయిల చెల్లింపులో యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారని దీనివల్ల యాజమాన్యాలకు లాభాలు కార్మికులపై భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ సంస్థలను లీజుకు ఇవ్వడం అమ్మేయడం ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారని దీనివల్ల మొత్తం ప్రభుత్వ రంగం నిర్వీర్యమై యువత ఉపాధి అవకాశాలు సన్నగిల్లి , సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నారని విమర్శించారు. లక్షల కోట్ల ఆదాయం ఆస్తులు ఉన్న ఎల్ఐసి రైల్వే వంటి జాతీయ సంస్థల ప్రైవేటీకరణ వల్ల యువత కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము హైయర్ పెన్షన్ చెల్లింపు, అమలు ఓపిఎస్ రద్దు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నోరు మెదపడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగే ధర్నా కార్యక్రమాలలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, నాయకులు బాలకృష్ణ, రంగన్న, ఆంజనేయులు, రామకృష్ణ, వీరేష్,తిరుపతన్న, వెంకటేష్, ఆది, భాస్కర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి దిగిన కేటిఆర్

మొదటి పేజీ తరువాయి...

నాయకుడు కాంగ్రెస్ పార్టీ లోవున్న నాయకుడు తో కేటిఆర్ ఫోన్ చేసి మాట్లాడినట్టు సమాచారం. అదే విధంగా గట్టు బాసు హనుమంతు నాయుడు తో పార్టీ లోనే కొనసాగాలని తెలిపారని పార్టీ లొనే కొనసాగుతామని హనుమంతు మీడియా ముందు తెలిపారు. త్వరలోనే గద్వాల కు కేటిఆర్ పర్యటించే అవకాశం ఉన్నదని ,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గద్వాల నాయకులతో మంతనాలు చేస్తున్నట్టు సమాచారం . ఏదైమైన బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా లో ప్రతిష్టత తీసుకున్నదని తెలుస్తుంది. గద్వాల నియోజకవర్గం లోని బిసి లు నగరం లోని ప్రముఖ బిసి నాయకుడు మరియు బాసు హనుమంత నాయుడు, ఆంజనేయులు గౌడ్, గొంగళ్ల రంజిత్, మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి లు బీ ఆర్ ఎస్ వైపు భవిష్యత్తు లో కలిసి వుండే వుండే అవకాశం ఉంది.



## బీజేపీలోకి రావాలంటే..

# రాజీనామా చేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

సంబంధం లేదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవినీతి పరులను ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఈడీ కేసులున్న వాళ్లు, ఈడీ, సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న నేతలను బీజేపీలోకి చేర్చుకునే అవకాశం లేదన్నారు. ఇతర పార్టీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామన్నారు. ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రజా ప్రతినిధులను అనర్హులుగా చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ 'పాంచ్ న్యాయ్ పత్ర్' పేరుతో ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎంపీ కేశవరావుతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు%% ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదన్నారు. పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే, కచ్చితంగా అన్ని స్థానాల్లో బీజేపీయే గెలుస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.




## సాయి ధరమ్ తేజ్ ట్వీట్‌పై స్పందించిన

# తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం

మొదటి పేజీ తరువాయి...

పోస్టు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులను కోరారు. సోషల్ మీడియాలో ఉండే మృగాల నుంచి పిల్లలని కాపాడుకోవాలంటూ తల్లిదండ్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరారు. ఇది చాలా భయకరమైనదని, అసహ్యకరమైనదని పేర్కొన్నారు. ఫన్ అండ్ డ్యాంక్ అని పిలవబడే మారువేషంలో చైల్డ్ అబ్యూజ్‌కు పాల్పడుతున్న ఇలాంటి రాక్షసులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో ఇలాంటి భయంకరమైన చర్యలను అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లల భద్రత అనేది చాలా అవసరమైనదని పేర్కొన్నారు. ఈ పోస్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, తెలంగాణ, ఏపీ పోలీసులు ఎక్స్ ఖాతాలను ట్యాగ్ చేశారు. అయితే తొలుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ ఖాతాను తప్పుగా ట్యాగ్ చేసిన సాయి ధరమ్ తేజ్.. మరో పోస్టులో ఆ విషయాన్ని పేర్కొన్నారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఖాతాను ట్యాగ్ చేశారు. అయితే ఎక్స్‌లో సాయిధరమ్ తేజ్ చేసిన పోస్టుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఈ సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన సాయిధరమ్ తేజ్‌కు థాంక్స్ చెప్పారు. ఈ ఘటనను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామమని హామీ ఇచ్చారు. "ఈ సమస్యను మా దృష్టికి తీసుకొచ్చినందుకు సాయిధరమ్ తేజ్‌కు ధన్యవాదాలు. మన ప్రభుత్వానికి పిల్లల భద్రత అత్యంత ప్రాధాన్యత. ఈ ఘటనను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం" అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. సాయిధరమ్ తేజ్ సోషల్ మీడియా వేదికగా చేసిన అభ్యర్థనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. "ఈ క్లిష్టమైన సమస్యను లేవనెత్తినందుకు సాయిధరమ్ తేజ్‌కు ధన్యవాదాలు. పిల్లల భద్రత నిజానికి అత్యంత ప్రాధాన్యత. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చైల్డ్ అబ్యూజ్‌ను నిరోధించడానికి మా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మేము స్పష్టం చేస్తున్నాం. మన పిల్లలకు సురక్షితమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని సృష్టించడానికి కలిసి పని చేద్దాం" అని పేర్కొన్నారు.

# మణికొండ కేవ్ పబ్‌లో డ్రగ్స్ కలకలం

## 24 మందికి పాజిటివ్

గండిపేట్,జులై 07(ప్రభాత ఉదయం) మణికొండ ఖజాగూడలోని దీకేవ్ పఫ్ క్లబ్‌లో డ్రగ్స్ కలకలం రేపింది.మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నారనే సమాచారంతో రాయదుర్గం పోలీసులు,నార్కొటిక్ బ్యూరో అధికారులు ఆకస్మిక దాడులు చేశారు.సుమారు 50 మందిని అదుపులోకి తీసుకుని వారికి పరీక్షలు నిర్వహించారు.అందులో 24 మందికి పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయింది. దీంతో అందరిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డవారిలో పబ్ నిర్వాహకులు,డీజే ఆపరేటర్లు ఉన్నారు.ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాలు సేవించిన ఆనవాళ్లు లభించాయి. డీజే ఆపరేటర్‌తో కలిసి పబ్ నిర్వాహకులు డ్రగ్స్ అమ్మినట్లు గుర్తించారు.అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.అదుపులోకి తీసుకున్నవారిని కోర్టులో హాజరుపరుచనున్నారు.



# ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సమాజంలో మార్పు

## జగన్నాథ రథయాత్రలో సీఎం రేవంత్

హైదరాబాద్, జులై 7 (ప్రభాత ఉదయం): మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో తమ ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ముఖ్యమంత్రి రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం సర్వమతాలకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అన్ని మతాల భక్తులకు సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యత అని చెప్పారు. రాష్ట్రం శాంతి సౌఖ్యాలతో, సుభిక్షంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రార్థించారు. అనంతరం స్వామి వారికి హారతి ఇచ్చారు. అలాగే రథానికి గుమ్మడికాయతో దిష్టి తీశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన గోల్కొండ బోనాలు



మొదటి పేజీ తరువాయి...

మొదలయ్యాయి. హైదరాబాద్ మహా నగరంలో వైభవంగా జరిగే బోనాల వేడుక చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. డప్పు చప్పళ్లు, శివసత్తులు పూనకాలు, పోతరాజులు విన్యాసాలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ రోజు మొదలైన బోనాల సందడి ఆషాడం మాసం ముగిసేవరకూ ఘనంగా జరగనున్నాయి..ఆఖరి రోజు గోల్గొండ కోటలోనే ముగింపు ఉత్సవాలు జరగనున్నాయి.అంటే మొదటి పూజ చివరి పూజ గోల్కొండ జగదాంబ అమ్మవారి ఆలయంలోనే . ఈ నెల 21న లష్కర్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి బోనాలు, ఈ నెల 28న పాతబస్తీ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు జరుగుతాయి. పాతబస్తీలో 11 రోజుల పాటు ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతాయి. సింహవాహిని మహంకాళి ఆలయంతో పాటూ ఉప్పుగూడ మహంకాళి ఆలయం, హరిబౌలి అక్కన్న మాదన్న ఆలయాల్లోనూ బోనాలు సమర్పిస్తారు. ఈ నెలలో ప్రతి గురువారం, ఆదివారం బోనాల వేడుకలు నిర్వహిస్తారు. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి ఆలయంలో జరిగే బోనాలకు ఘనచరిత్ర ఉంది. 1814 నుంచి అక్కడ బోనాల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. జూలై 29న రంగం నిర్వహించనున్నారు. అంబారీపై అమ్మవారి ఊరేగింపు, పలహారం బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఆషాడమాసం అంటే వానలు కురిసే సమయం...అంటువ్యాధులు విజృంభించి అనారోగ్యం పెరిగే సమయం. ఈవ్యాధుల నుంచి రక్షించమ్మా అని వేడుకుంటూ అమ్మ ప్రసాదించిన ఆహారాన్ని ఆమెకు కృతజ్ఞతతో సమర్పించే భోజనమే బోనం. అందుకే ఈ క్రతువు కోసం వినియోగించే వస్తువులన్నీ వైరస్ లను తరిమేసేవే.. వేపాకులు, పసుపు, పసుపునీళ్లు..ఇవన్నీ ఆరోగ్యానికి దివ్యమైన ఔషధాలే. ఆయురారోగ్యాలను ప్రసాదించి చల్లంగ చూడమ్మా అంటూ భక్తిపూర్వకంగా బోనాలు సమర్పిస్తారు.

# ఘనంగా గోల్కొండలో ఆషాడం బోనాల సందడి



గోల్కొండ బోనాల ఉత్సవాలలో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, రాకేష్ రెడ్డి లు



కుమ్మర్లు నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ఆషాఢ జాతర షురూ..గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం గోల్కొండలో ఆషాడం బోనాల సందడి..

గోల్కొండ,జులై 07(ప్రభాత ఉదయం) ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు నగరంలో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చారిత్రక గోల్కొండ కోటలో కొలువుదీరిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించి..బోనాల ఉత్సవాలు ప్రారంభించారు.లంగర్ చౌరస్తాలో పోతురాజుల వీరంగాలు శివశక్తుల ఆటలతో జాతర శోభ సంతరించుకుంది.మధ్యాహ్నం 12 గంటలకు లంగర్ హౌస్ నుంచి దప్పుచప్పుళ్ల,పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి గోల్కొండ చోటా బజార్‌లో దిగంబర్ పంతులు ఇంట్లో అమ్మవారిని ఆభరణాలతో అలంకరించి..గోల్కొండ కోటపై ఉన్న ఆలయం వరకు ఊరేగించి తొట్టెలను సమర్పించారు. అనంతరం బజార దర్వాజా వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారికి ఊరేగింపుగా గోల్కొండ కోటకు తీసుకెళ్లారు.ఆదివారం తొలి పూజ కావడంతో ప్రభుత్వం తరఫున అమ్మవారికి స్పీకర్ గడ్డం ప్రసాద్,మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పట్టువస్త్రాలు సమర్పించారు. పోతురాజులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నృత్యాలు చేయడం ఆకట్టుకుంది.హైదరాబాద్, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి చెప్పారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని అన్నారు.ఆదివారం గోల్కొండలో మొదలైన ఈ బోనాలు 9 వారాల పాటు ఘనంగా జరుగుతాయని, మళ్లీ గోల్కొండ కోటలనే బోనాలు ముగుస్తాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక,మహారాష్ట్రలతో పాటు దేశ, విదేశాల సందర్శకులు తరలివస్తున్నారు.ప్రతి ఆదివారం, గురువారం జగదాంబిక అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. గోల్కొండ కోటలోని జగదాంబిక,మహంకాళి, ఎల్లమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల పండగ ఓ భాగమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం గోల్కొండ కోటలో కొలువుదీరిన జగదాంబిక,మహంకాళి,ఎల్లమ్మను దర్శించుకు న్నారు. ఆయన ప్రత్యేక పూజాలు చేసి మొక్కు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

### భారీ పోలీస్ బందోబస్తు..డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

గోల్కొండ బోనాల కోసం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామని దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.బోనాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం కోసం 600 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామని,సీసీ కెమెరాల నిఘాలో బోనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.గోల్కొండ కోటకు వచ్చే వారికి మూడు ప్రాంతాల్లో పార్కింగ్ ఉంటుందని,సెవన్ టూంబ్స్ వద్ద ఓ పార్కింగ్,లంగర్‌హౌస్ హుడా పార్కు వద్ద పార్కింగ్,రాందేవ్‌గూడ దాటిన తర్వాత ఓ పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయించామని తెలిపారు. అంతేకాకుండా సెవన్ టూంబ్స్,రాందేవ్‌గూడల వైపు నుంచి వచ్చే వారికి పార్కింగ్ దగ్గర నుంచి కోట వరకు ఉచిత సెట్విన్ బస్సు,లంగర్‌హౌస్ హుడా పార్కు నుంచి వచ్చే వారి కోసం ఫ్రీ ఆటోలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్నట్లు డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ప్రజలందరూ పోలీసులకు సహాయ సహకారాలు అందించి ప్రశాంత వాతావరణంలో బోనాలను జరుపుకోవాలన్నారు.



గోల్కొండ బోనాలు ఉత్సవాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



# ఏపీ ముఖ్యమంత్రికి అభినందనలు

రాజేంద్రనగర్, జూలై7(ప్రభాత ఉదయం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది..

# రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా కోడూరి కుమారి




శంషాబాద్, జూలై 7( ప్రభాత ఉదయం) బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా తొండుపల్లికి చెందిన కోడూరి కుమారి నియమితులైనారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి. రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి. కోడూరి కుమారి కి నియామక పత్రాన్ని అందజేసినారు. తొండుపల్లి లో పార్టీ బలోపేతం కోసం కుమారి ఎంతగానో కృషి చేశారు. ఈ సందర్భంగా కోడూరి కుమారి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మహిళా మోర్చాను బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తిలా కృషి చేస్తానని తెలియజేసినారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అందజేసిన రాష్ట్ర జిల్లా మండల సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు చెప్పారు.



జాన్ సామ్యూల్ చెవాకుల జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న తల్లి తండ్రులు రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి

# రాజేంద్రనగర్ మన్నా చర్చ్‌లో జాన్ సామ్యూల్ చెవాకుల జన్మదిన వేడుకలు

బుద్వేల్, జూలై7(ప్రభాత ఉదయం): మున్నా ఫుల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ , సిస్టర్ సిహెచ్ ప్రభావతి ల కుమారుడు అమెరికాలో నివాసం ఉంటున్న జాన్ సామ్యూల్ చెవాకుల జన్మదిన వేడుకలు ఆదివారం మన్నా చర్చిలో ఘనంగా నిర్వహించారు. కుమారుని జన్మదిన వేడుకల సందర్భంగా తల్లిదండ్రులు చర్చ్ యూత్ తో కలసి కేక్ కట్ చేశారు. జాన్ సామ్యూల్ చెవాకుల కు దేవుడు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.



# భువనగిరి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన ముంగి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్,జులై 07(ప్రభాత ఉదయం) భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.చామల తొలిసారి పోటీ చేసి ఘనవిజయంతో గెలుపొందడంపై శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.అనంతరం ఇరువురు పలు అంశాలపై చర్చించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.ముంగి జైపాల్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నాయకులు హనుమంతు నాయుడు

# బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. తొలి సిఎం కేసిఆర్ అడుగుజాడలో నడుస్తాం**
**కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలం**
**బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హన్మంతునాయుడు**
**స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు కుటుంబం నాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీతోనే**


గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 7(ప్రభాత ఉదయం)తెలంగాణ తొలి సీఎం కేసిఆర్ నాయకత్వంలో పని చేస్తామని, పార్టీ మారే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హన్మంతునాయుడు, నాయకులు మోనేష్ మారోజు, తిరుమల్, వెంకటేష్, తదితరులు స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బాసుశ్యామల హన్మంతునాయడు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాసు శ్యామల హన్మంతునాయుడు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో తొలి సిఎం కేసిఆర్ వెనంటే ఉంటూ ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకోవడం జరిగిందన్నారు. నాడు ఆర్డీఎస్ సాధించుకోవడానికి కేసిఆర్ చేపట్టిన పాదయాత్రలో నడిగడ్డ నుంచి ఉద్యమకారులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కేసీఆర్ అడుగుజాడల్లో మా కుటుంబం ఉద్యమ కాలం నుండి నేటి వరకు కొనసాగిస్తూ వస్తున్నామని, కొన్ని అనివార్యకారణాల వల్ల మా కుటుంబానికి గద్వాల ఎమ్మెల్యే దక్కకున్న పార్టీ కోసం కష్టపడి, భారీ మెజారిటీతో గులాభీ జెండా ఎగురవేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణకు కవచం అని, తెలంగాణ ప్రయోజనాల కోసమే పాటుపడుతుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టడం ఖాయమని చెప్పారు. ఆరు గ్యారెంటీల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ హామీలు అమలుపరచడంలో విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వలాభాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రనా నడిగడ్డలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కాలేదని, ఇంకా బీఆర్ఎస్ పార్టీకి ప్రజలలో మంచి ఆదరణ ఉందని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో గులాభీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పించి నడిగడ్డలో పార్టీ బలోపేతం చేస్తామని, ఎవరూ అధైర్యపడకుండా పార్టీలో కొనసాగించాలని కోరారు.



ప్రత్యేక ఆహ్వానితులు

# నేటి నుంచి కిస్మత్‌పూర్ రాక్ చర్చిలో డాక్టర్ కుముయి సభలు

**ప్రతి రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభం**



డాక్టర్ డబ్ల్యు ఎఫ్ కుముయి

బుద్వేల్, జూలై7 (ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం కిస్మత్ పూర్ లో గల రాక్ చర్చి క్యాంపస్ లో రక్షణ టీవీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ కుముయి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈ సభలకు ప్రపంచం నలుమూలల నుంచి క్రైస్తవ సంఘ కాపరులు, నాయకులు, విశ్వాసులు హాజరుకానున్నారు. ప్రార్థన సమావేశాలలో మన్నా మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి, మన్నా మినిస్ట్రీస్ చైర్మన్ బిషప్ సుదర్శన్ జ్యోతి కొమానపల్లి, రాక్ చర్చి మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ పి. దీవెన్ కుమార్ పాల్గొననున్నారు. నిర్వాహకులు రక్షణ టీవీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల బెన్హర్, డైరెక్టర్ రెవరెండ్ ప్రసాద్ చౌదరీ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత సువార్త గాయకులు రెవరెండ్ ఎం యేసుపాల్ క్రైస్తవ గీతాలను అలపిస్తారని నిర్వాహకులు తెలిపారు.



నిర్వాహకులు

# ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం

రాజేంద్రనగర్, జూలై7(ప్రభాత ఉదయం): మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవానికి అణాగారిన, పీడిత, బలహీన వర్గాల సంక్షేమానికై ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఆదివారం నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ చౌరస్తా వద్ద , రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఎగుర వేశారు. దళిత జాతి ముద్దుబిడ్డ బడుగు, బలహీన,పీడిత వర్గాల ఆశాజ్యోతి, వికలాంగుల, వితంతువుల పెద్దదిక్కు ఆరోగ్యశ్రీ పథక స్ఫూర్తి దాత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత దండోరా దళపతి గౌరవనీయులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలు రాజేంద్రనగర్ సర్కిల్ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు లింగని కృష్ణ, గడ్డం సామేల్ ల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ జోగి రవి , ఎస్టీ మోర్చ మైలార్దేవ్పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి పాట్లావత్ రామారావు, ఎస్సీ మోర్చా మైలార్దేవ్పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆదిమూల చంద్రశేఖర్ ,బాలస్వామి , వెంకటయ్య , మాధవులు , అరుణ్, హరినాథ్, మరియు ఉపకులాల నాయకులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ లో....

ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు వనం నర్సింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల మనుగడ కోసం జాతిని ముందుకు నడుపుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంద కృష్ణ మాదిగ జన్మదినము సందర్భముగా ఆయనకు మాదిగ జాతి మొత్తం శుభాకాంక్షలు తెలియచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమము లో నానగారి రామచందర్ మాదిగ, లింగని కృష్ణ మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, డా"శ్రీరాములు మాదిగ, పరంజ్యోతి మాదిగ, ఎడ్లకాడి సూర్యం మాదిగ, ఆదిరాల శ్రీనివాస్, అప్పరెడ్డి గూడెం మహేందర్ మాదిగ, సికందర్ మాదిగ, ఎడ్లకాడి చంద్ర శేకర్ మాదిగ, కందుకూరి యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో దండోర జెండా ఎగురవేసిన మాదిగ నాయకులు

# జింబాబ్వేపై శతక్కొట్టిన అభిషేక్ శర్మ

## రెండో మ్యాచ్‌లో జింబాబ్వేను చిత్తు చేసిన టీమ్ ఇండియా

టీమ్ ఇండియా జింబాబ్వేతో అయిదు టీ20 సీరీస్ ఆడుతోంది. ఇప్పటికి రెండు మ్యాచ్‌లు జరిగాయి. మొదటి మ్యాచ్ జింబాబ్వే గెలిస్తే రెండో మ్యాచ్‌లో భారత కుర్రాళ్ళు ఘన విజయం సాధించారు. రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది టీమ్ ఇండియా. 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే నష్టపోయి 234 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిషేక్ శర్మ 47 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్స్‌లు లతో సెంచరీ చేయగా.. రుతురాజ్ గైక్వాడ్ 47 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్ 77 పరుగులు చేసి అర్ధ శతకంతో మెరిశాడు. అయితే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం రెండు పరుగులకే అవుట్ అయ్యాడు. తరువాత వచ్చి బ్యార్లు ఇద్దరూ నెమ్మదిగా ఆడారు. దీంతో భారత కోరు 180 కూడా దాటడం కష్టమే అనిపించింది. కానీ అభిషేక్ వర్మ హాఫ్ సెంచరీ తర్వాత వేగంగా ఆడేసరికి స్కోరు కూడా పరుగులు పెట్టింది. డియోన్ మేయర్స్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4, 6, 4 బాదేశాడు. రజా వేసిన 13 ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు రాబట్టాడు అభిషేక్. తరువాత మసకద్జ వేసిన ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టి అభిషేక్ తన సెంచరీని సేర్తి చేసుకున్నాడు. చివర్లో రింకూ సింగ్ కూడా 22 బంతుల్లో 48 పరుగులు చేసి సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. మరోవైపు భారత్ ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించలక జింబాబ్వే ఆటగాళ్ళు చతికిల పడ్డారు. భారత బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ మద్వీర 43 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బ్రియాన్ బెనెట్ 9 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లతో 26 పరుగులు చేసి దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. జాంగ్వి (33), జోనాథన్ క్యాంప్‌బెల్ (10) పరుగులు చేశారు. ఇన్నోసెంట్ కైయా (4), సికిందర్ రజా (4) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. క్లైవ్ మండాడే (0), డియోన్ మేయర్స్ (0) పరుగుల ఖాతా తెరవలేదు. భారత బౌలర్లలో అవేశ్ ఖాన్ (3/15), రవి బిష్ణోయ్ (2/11), ముకేశ్ కుమార్ (3/37) జింబాబ్వేను కట్టడి చేశారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ పడగొట్టాడు.







### రాబోయే రెండు ఐసీసీ సిరీస్‌లకు
# రోహిత్ శర్మకే కెప్టెన్సీ

టీ20 వరల్డ్ కప్ ను భారత్ కు అందించిన రోహిత్ శర్మ వచ్చే ఏడాది ఫిబ్రవరి లో పాకిస్తాన్ లో జరగనున్న ఛాంపియన్ ట్రోఫీకి,లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, కూడా ప్రాతినిధ్యం వహిస్తాడని బీసీసీఐ సెక్రటరీ జైషా తెలిపారు.ఆ తర్వాత జూన్ నెలలో లండన్‌లోని లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, ఫైనల్‌లో భారత్ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ చారిత్రాత్మక విజయం కోసం నేను టీమ్ ఇండియాను అభినందించాల నుకుంటున్నాను.ఈ విజయాన్ని కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, (ఔట్‌గోయింగ్) హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ,రవీంద్ర జడేజాలకు అంకితం చేయాలనుకుంటున్నాను.ఇది మా మూడవ ఫైనల్. గత ఒక సంవత్సరంలో మేము జూన్ 2023లో (ఆస్ట్రేలియాతో ఓవల్‌లో) ఓడిపోయాము.నవంబర్ 2023లో, మేము 10 విజయాలు సాధించాము (ప్రపంచ కప్‌లో),



ప్రజల హృదయాలను గెలుచుకోలేక పోయాము.కానీ ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్ విజయంతో భారత్ జట్టు మంచి ఉత్సాహంలో ఉంది.రాబోయే రెండు ఐసీసీ ఈవెంట్లలో భారత్ జట్టు ఖచ్చితంగా విజయం సాధిస్తుందని జైషా ఆశాభావం వ్యక్తం చేశారు.



# రేట్లు తగ్గాయి.. జనం పెరిగారు

గత వారం భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి 2898 ఏడీ' సినిమా ఆ అంచనాలను పూర్తి స్థాయిలో అందుకోకపోయినా బాక్సాఫీస్ దగ్గర బాగానే పెర్ఫామ్ చేసింది. తొలి వీకెండ్లోనే రూ.500 కోట్ల మేర గ్రాస్ వసూళ్లు సాధించడమంటే మాటలు కాదు. కానీ అన్ని సినిమాల్లాగే ఇది కూడా వీకెండ్ అయ్యాక డ్రాప్ అయింది. అలా అని వసూళ్లు మరీ పడిపోలేదు. ఓ మోస్తరు కలెక్షన్లతో సినిమా వీక్ డేస్‌లో బండి నడిపించింది. ఐతే ఈ సినిమా మీద బయ్యర్ల భారీ పెట్టుబడుల దృష్ట్యా లాంగ్




రన్ అవసరమైంది. రెండో వీకెండ్లో కూడా సినిమా మంచి ఆక్యుపెన్సీలతో నడిస్తేనే బయ్యర్లు సేఫ్ జోన్లోకి వచ్చే పరిస్థితి. ఐతే రెండో వీకెండ్లోనూ కొత్త సినిమాలా జనాలను థియేటర్లకు రప్పించడంలో 'కల్కి' విజయవంతమవుతున్నట్లే కనిపిస్తోంది. శనివారం రెండు తెలుగు రాష్ట్రాల్లో 'కల్కి' థియేటర్లు జనాలతో కళకళలాడాయి. తొలి వీకెండ్ తర్వాత వీక్ డేస్ ఎలా ఉన్నా.. వీకెండ్ సమయానికి వసూళ్లు పుంజుకుంటాయని తెలుసు. కానీ అనుకున్న దానికంటే ఎక్కువ ఆక్యుపెన్సీలే కనిపిస్తున్నాయి థియేటర్లలో. శనివారం సాయంత్రం, నైట్ షోలకు చాలా థియేటర్లు దాదాపు నిండిపోయాయి. హౌస్ ఫుల్స్ కూడా పడ్డాయి. ఈ విషయంలో టికెట్ల ధరలు సాధారణ స్థాయికి రావడం ప్లస్ అయినట్లు కనిపిస్తోంది. తొలి వారం సగటున వంద రూపాయల దాకా అదనపు రేటు పెట్టాల్సి రావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ వెనుకంజ వేశారు. సినిమా పిచ్చి ఉన్న వాళ్లే తొలి వీకెండ్లో సినిమా కోసం ఎగబడ్డారు. ఐతే రేట్లు ఎక్కువ ఉన్నాయని వెనుకంజ వేసిన ప్రేక్షకులంతా రెండో వీకెండ్లో నార్మల్ రేట్లతో సినిమా చూసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. కచ్చితంగా థియేటర్లలో చూడాల్సిన సినిమా అనే టాక్ రావడంతో 'కల్కి'ని సాధారణ రేట్లతో జనం బాగా చూస్తున్న ట్రెండ్ కనిపిస్తోంది. కాబట్టి రెండో వీకెండ్లో 'కల్కి' మంచి వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### భారతీయుడు 2
# ప్రీ రిలీజ్‌లో రకుల్ సందడి

కమల్ హాసన్ 'భారతీయుడు 2'లో సిద్ధార్థ్, రకుల్ జంటగా నటించారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్‌లో ఆమె ఈ డ్రస్‌లో సందడి చేశారు. శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా నటించిన 'ఇండియన్ 2' / 'భారతీయుడు 2' సినిమాలో నటించడం తనకు ఎంతో గర్వంగా ఉందని హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తెలిపారు. శంకర్ 'భారతీయుడు 2' సినిమాలో సిద్ధార్థ్ సరసన రకుల్ ప్రీత్ సింగ్ నటించిన సంగతి తెలిసిందే. అతడొక అద్భుతమైన నటుడని, అతనితో మళ్లీ నటించాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. జూలై 12న థియేటర్లలో 'భారతీయుడు 2' విడుదల అవుతున్న సందర్భంగా ఆదివారం (జూలై 7న) హైదరాబాద్ సిటీలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఆ వేడుకలో రకుల్ ప్రీత్ సింగ్ ఈ దుస్తుల్లో సందడి చేశారు. 'భారతీయుడు 2' సినిమాలో నటీనటులు అందరినీ సినిమాటోగ్రాఫర్ రవి వర్మన్ చక్కగా చూపించారని రకుల్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రేక్షకులు అందరూ జూలై 12న సినిమాను తప్పకుండా థియేటర్లలో చూడాలని ఆమె కోరారు. నిజం చెప్పాలంటే... పెళ్లికి ముందు రకుల్ ప్రీత్ సింగ్ అంగీకరించిన సినిమాల్లో 'భారతీయుడు 2' ఒకటి. కరోనాతో పాటు పలు కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యం అయ్యింది. 'భారతీయుడు 2'తో సౌత్ సినిమా ఇండస్ట్రీలో తనకు మళ్లీ పూర్వ వైభవం రావడం ఖాయమని రకుల్ ప్రీత్ సింగ్ భావిస్తున్నారట.

## టైటానిక్ నిర్మాత జాన్ లాండౌ కన్నుమూత!



జాన్ లాండౌ హాలీవుడ్ సినిమాలో ప్రముఖ నిర్మాత. 63 ఏళ్ల వయస్సులో టైటానిక్ , అవతార్ సహా ప్రపంచ ప్రసిద్ధ చిత్రాలను నిర్మించిన ఆయన ఆస్కార్ అవార్డులు కూడా గెలుచుకున్నారు. ఇటీవల క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంలో జాన్ లాండౌ ఆకస్మికంగా మరణించాడు. ఆయన మరణం హాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. జాన్ లాండౌ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.లాండౌ కుటుంబ సభ్యులు శనివారం ఆయన మరణించినట్లు ప్రకటించారు. మరణానికి కారణం ఇంకా నివేదించబడలేదు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.